## కార్యకర్తను పరామర్శించిన ఇమాన్యుల్ రాజు



**జఫర్గడ్ ప్రతినిధి, సెప్టెంబర్ 4,(తరంగాలు):** మండల కేంద్రంలో తను నమ్మిన కాంగ్రెస్ కార్యకర్త మాజీ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ రడపాక రాజకుమార్ ని స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిర తనయుడు సింగపురం ఇమ్మానుయేల్ రాజు పరామర్శించడం జరిగింది. వీరితోపాటు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి మౌనిక, జనగామ జిల్లా కార్యదర్శి చాగంటి మనీ, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు సింగపురం నాగయ్య, చిల్పూర్ బీసీ సెల్ మండల అధ్యక్షులు కండ్లగోల్ల బాలరాజు, రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఇమాన్యుల్ రాజు



**జఫర్గడ్ ప్రతినిధి, సెప్టెంబర్ 4,(తరంగాలు):** మండలలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గాదరి కొమురయ్య మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించిన స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిర తనయుడు సింగపురం ఇమ్మానుయేల్ రాజు వీరితోపాటు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి మౌనిక,జనగామ జిల్లా కార్యదర్శి చాగంటి మనీ,జిల్లా ఎస్సీ సెల్ నాయకులు సింగపురం నాగయ్య, చిల్పూర్ బీసీ సెల్ మండల అధ్యక్షులు కండ్లగోల్ల బాలరాజు, రాజకుమార్, తిమ్మాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు కోల ప్రశాంత్ గౌడ్, గోనే హరికృష్ణ, కోడిమెల సురేష్, పులి శోభన్ బాబు, పులి రాజు, గొట్టుముక్కల రాజు, కొడిమెల వెంకటేశ్వర్లు, ఎర్ర బిక్షపతి, పెంతాల లక్ష్మయ్య, పెంతాల రాజు, పెంతాల శ్రావణ్, ఎర్ర రాజు, యువజన కాంగ్రెస నాయకులు అనుబంధ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### శ్రీకృష్ణుడి ఆశీస్సులతో

# ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి





- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 4, తరంగాలు :** శ్రీకృష్ణుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థించినట్లు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తెలిపారు. శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని గణేష్ నగర్ డివిజన్‌లోని చెరుకుపల్లి కాలనీ, పాపయ్య నగర్ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. చెరుకుపల్లి కాలనీలో శ్రీ వంశీకృష్ణ యాదవ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 32 సంవత్సరాలు నుండి నిర్వహిస్తున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం శ్రీకృష్ణ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా పాపయ్య యాదవ్ నగర్ లో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లోనూ స్థానిక కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై శ్రీకృష్ణ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకృష్ణ పరమాత్మ ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, శాంతియుతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. సమాజంలో ఐక్యత, సోదరభావం, పరస్పర సహకారం మరింత బలపడాలని, సంస్కృతి సాంప్రదాయాన్ని భవిష్యత్తు తరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ దైవభక్తి మార్గంలో నడవాలని సూచించారు. అదేవిధంగా శ్రీకృష్ణుడి రూపంలో వేషధారణ ధరించిన బాలలతో పాటు కూచిపూడి నృత్యాలు ప్రదర్శించిన చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, కృష్ణ యాదవ్, వెంకటేష్ యాదవ్, లింగం యాదవ్, ఉత్సవ కమిటీ సభ్యులు కోటేశ్వరరావు,ఎంవీ రావు, జెపి కుమార్, కిషోర్, సురేష్ మరియు పాపయ్య నగర్ కమిటీ సభ్యులు రంగనాథ్, వెంకట్ రావు శ్రీనివాస్ రావు, తిరుమల రాజ్, గాజుల శ్రీనివాస్ లతో పాటు భక్తులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగి కోటీశ్వరులవ్వాలి

- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)
- సత్తుపల్లిలో ఇందిర మహిళాశక్తి సదస్సు.. మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ



**ఖమ్మం జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 4,తరంగాలు :** మహిళలు ఎవరి మీద ఆధారపడకుండా స్వతంత్రంగా జీవిస్తూ ఆర్థికంగా ఎదిగి కోటీశ్వరులుగా మారాలన్నదే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం వడ్డీలేని రుణాలు, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తోందన్నారు. సత్తుపల్లి పట్టణంలోని ఎం.ఆర్. గార్డెన్స్‌లో 1000 రోజుల ప్రజా పాలనలో భాగంగా నిర్వహించిన ఇందిర మహిళాశక్తి సదస్సులో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతూ మహిళా సంఘాలు పొదుపు, రుణాలకే పరిమితం కాకుండా వ్యాపార రంగంలోకి రావాలని సూచించారు. టిఫిన్ సెంటర్లు, క్యాంటీన్లు, డెయిరీ, పౌల్ట్రీ, సోలార్, కుట్టు యూనిట్లు, అటవీ ఉత్పత్తుల ఆధారిత వ్యాపారాలను చేపట్టాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రుల్లో ఇందిర మహిళాశక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేసి మహిళలకు ఆదాయ మార్గాలు కల్పిస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలతో పాటు లోన్ ఇన్సూరెన్స్, ప్రమాద బీమా వంటి సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. మహిళలకు ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. మహిళల విద్య, ఉచిత బస్సు ప్రయాణం, మహిళల పేర్లపై ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వంటి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ మహిళలకు వివిధ రంగాల్లో ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో మహిళల ఆధ్వర్యంలో సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభం కావడం విశేషమని, దాని ద్వారా నెలకు సుమారు రూ.2.50 లక్షల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ నియోజకవర్గంలో కొత్తగా సుమారు 470 మహిళా సంఘాలు ఏర్పడ్డాయని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులకు రుణాలు, ప్రమాద బీమా, లోన్ బీమా వంటి సౌకర్యాలు అందిస్తున్నామని, ఇప్పటికే సుమారు 870 మంది సభ్యులకు లోన్ బీమా ప్రయోజనం అందిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రెహ్మాన్ బేగం, కల్లూరు ఏసీపీ వసుందర, మున్సిపల్ కమిషనర్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లందులో సిండికేట్ వ్యవస్థకు స్వస్తి పలకాలి

- సిండికేట్ పరంపరకు అడ్డుకట్ట వేయాలని బిజెపి డిమాండ్



**ఇల్లందు ప్రతినిధి, సెప్టెంబర్ 4, (తరంగాలు):** ఇల్లందులో మద్యం సిండికేట్ తో ప్రజలు ఆందోళన చెందుతున్న క్రమంలో తాజాగా ఒక చికెన్ వ్యాపారి తక్కువ ధరకు విక్రయాలు సాగిస్తుండగా, మిగతా వ్యాపారస్తులు అతనికి వ్యతిరేకంగా చికెన్ వ్యాపారాన్ని కూడా సిండికేట్ చేసే దిశగా ప్రయత్నాలు సాగిస్తున్నట్టు సమాచారం అని, ఇలాగే ప్రతి వ్యాపారాన్ని సిండికేట్ చేస్తూ ప్రజలను దోచుకునే పద్ధతి కి స్వస్తి పలకాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. పెరుగుతున్న ధరలతో ఇప్పటికే ప్రజలు కష్టాలు పడుతుంటే ఈ సిండికేట్ అక్రమాలతో మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా ప్రజల పరిస్థితి తయారయిందని ,అయినా ఈ సిండికేట్ దరిద్రం ఇల్లందు ప్రాం తానికే ఎందుకు పట్టుకుంది, ఇందుకు సహకరిస్తున్న ప్రజా ప్రతినిధులు ప్రజాక్షేత్రంలో వ్యతిరేకత చవిచూడాల్సివ స్తుందని హెచ్చరించారు. ఇలాగే వ్యవహరిస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని, ఆందోళన చేపడ తామని తెలియజేశారు. భారతీయజనతా పార్టీ. అధికార ప్రతి నిది దోమల మహేశ్వ ర్,రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు మావునూరి మాధవ్,జిల్లా నాయకులు శాసనాల రామ య్య,నియో జకవర్గ కన్వీనర్ గోపికృష్ణ ఓ ప్రకటనలో పేర్కొ న్నారు.

## తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజే ఏ) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సయ్యద్ ఖాసీం



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా షేక్ సయ్యద్ ఖాసీం( అక్షిత దిన పత్రిక బ్యూరో చీప్ ) నియమితులయ్యారు. టీజేఏ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా టీజేఏ జిల్లా అధ్యక్షులు జి నాగ స్వామి నియామక పత్రం అందించారు.

ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ ఖాసీం మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) యూనియన్ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి జిల్లా బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షుడు నాగ స్వామికి టీజేఏ రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆశా కార్యకర్తల వేతనం రూ.18 వేలకు పెంచాలి

- ఎన్నికల హామీని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి: బీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిలివేరు ప్రభాకర్



**నల్లగొండ ప్రతినిధి , సెప్టెంబర్ 4, తరంగాలు:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ మేరకు ఆశా కార్యకర్తల ఫిక్స్‌డ్ వేతనాన్ని నెలకు రూ.18,000లకు వెంటనే పెంచాలని బీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిలివేరు ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం బీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిలివేరు ప్రభాకర్, ఆశా కార్యకర్తల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షురాలు సింగం రేణుక ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తల ఫిక్స్‌డ్ వేతనాన్ని రూ.18,000లకు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఏఎంసీ టార్గెట్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అలాగే 9-4 సెంటర్ డ్యూటీని రద్దు చేయాలని, ఆన్‌లైన్ పైపులైన్, ఎన్‌సీఓ, అబ్బా తదితర అదనపు పనులను ఆశా కార్యకర్తలతో చేయించడం నిలిపివేయాలని కోరారు.



ఆశా కార్యకర్తలకు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ నల్లగొండ అదనపు కలెక్టర్ కార్యాలయం, డీఎంహెచ్ఓ కార్యాలయంలో వినతిపత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పలువురు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ దిన పత్రిక

**తరంగాలు**

THARANGALU DAILY NEWS

శనివారం, 05 సెప్టెంబర్ , 2026



## ఎస్ క్యూ ఐ సేవలు అభినందనీయం

- ఇండియా బిషప్ రమేష్ బాలన్



**ఖమ్మం : సెప్టెంబర్ 4 (తరంగాలు):**
స్పిరిట్ క్వెస్ట్ ఇంటర్నేషనల్ ఎస్ క్యూ ఐ పెంతుకోస్టల్ దయాసిస్ సేవలు అభినందనీయమని ఇండియా బిషప్ రమేష్ బాలన్ అన్నారు. శుక్ర వారము పట్టణ పరిధిలోని లివింగ్ లాంబ్ సొసైటీ బిషప్ సతీష్ కుమార్ కరెడ్ల వారి ఆధ్వర్యంలో సేవకుల ఆర్డినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ క్యూ ఐ ఇంటర్నేషనల్ పెంతుకోస్తుల దయాసిస్ ఇండియా బిషప్ రమేష్ బాలన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు సేవకులకు ఆర్డినేషన్ మరియు మ్యారేజ్ రిజిస్టర్ లైసెన్సులు వారి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా బిషప్ రమేష్ బాలన్ మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో సేవా పరిచర్య జరిగిస్తున్న సేవకులను ప్రోత్సహించటం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ సంస్థలో పనిచేస్తున్న పాస్టర్లకు సామాజిక ఆరోగ్య భద్రత కల్పించనున్నట్లు బిషప్ రమేష్ బాలన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియా పి ఆర్ ఓ బిషప్ మదన రాజు చక్కటి సందేశము అందించారు. ఈ కార్యక్రమమును ఉద్దేశించి బిషప్ సతీష్ కుమార్ కరెడ్ల మాట్లాడుతూ ఎంతోమంది సేవకులకు మేలుకరమైన సేవలు అందిస్తున్న ఎస్ క్యూ ఐ పెంతుకొస్తుల దయాసిస్ ఇండియా బిషప్ రమేష్ బాలన్ కి, ఎస్ క్యూ ఐ పీఆర్వో బిషప్ మదన్ రాజు కి, అయిదు రాష్ట్రాల బిషప్ ప్రకాశం కి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ గా నియమించబడిన బిషప్ వై. సతీష్ రెడ్డి కి, ఎస్ క్యూ ఐ సెంట్రల్ ఆఫీస్ ఇంచార్జ ధనశేఖర్ కి కృతజ్ఞతలు తెలియజెశారు. ఈ సందర్భముగా ఎస్ క్యూ ఐ పెంతే కోస్తుల దయాసిస్ ఇండియా తరపున ఖమ్మం జిల్లా బిషప్ గా సతీష్ కుమార్ కరెడ్ల నియమించబ డ్డారు.ఈ కార్యక్రమములో సీనయర్ సేవకులు ఎం.భూషణం, బిల్లీగ్రహం, సైమన్ పాల్, మహేష్ ,కాంతయ్య, రాజేష్ , యోహాను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మత్స్యగిరి ఆలయంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్సి సెప్టెంబర్ 4 తరంగాలు**



వలిగొండ మండల పరిధిలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా అర్చకులు ప్రత్యేక పూజలు మరియు శ్రీ కృష్ణుడికి 9 కలశాలతో అభిషేకం,అలంకరణ,హారతి,తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు కార్యనిర్వాణా అధికారి కొత్తపల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు,తదితరులు పాల్గొన్నారు.



# 1000 రోజుల పాలనలో సంక్షేమం- అభివృద్ధికి పెద్దపీట..

- కేటీఆర్ ఎన్ని యాత్రలు చేసినా ప్రజలు నమ్మరు: ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్సి సెప్టెంబర్ 4 తరంగాలు**



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పాలనను విజయవంతంగా పూర్తి చేసిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. హైదరాబాద్‌లోని అసెంబ్లీ మీడియా పాయింట్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఒకవైపు సంక్షేమం,మరోవైపు అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూనే ప్రజల అవసరాలకు అనుగుణంగా అనేక వినూత్న కార్యక్రమాలను చేపడుతున్నామని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని అన్నారు.తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుండటాన్ని సహించలేక కల్వకుంట్ల కుటుంబం,బీజేపీ నాయకులు ప్రభుత్వంపై అనవసర విమర్శలు చేస్తూ కాళ్లలో కట్టెలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీర్ల అయిలయ్య విమర్శించారు.అధికారం కోల్పోయిన అసహనంతో ఉన్న కల్వకుంట్ల కుటుంబం ప్రజలను తప్పుదోవ పట్టించడమే ధ్యేయంగా రాజకీయాలు చేస్తోందని అన్నారు. మార్చి నుంచి పాదయాత్ర చేస్తానని కేటీఆర్ నల్గొండలో ప్రకటించారని, కేటీఆర్ పాదయాత్ర చేసి ఆరోగ్యం కాపాడుకోవాలనుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే ఆయన పాదయాత్ర ఎందుకు చేస్తున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. బీఆర్ఎస్‌లో హరీష్ రావు ప్రభావం పెరుగుతుండటంతో కేటీఆర్‌లో ఆందోళన మొదలైందని, పార్టీలో హరీష్ రావు పెత్తనం పెరిగిపోతుండటంతో తన రాజకీయ భవిష్యత్తుపై కేటీఆర్ భయపడుతున్నారని బీర్ల అయిలయ్య అన్నారు. తనను పార్టీ నుంచి హరీష్ రావు బయటకు పంపారని, భవిష్యత్‌లో కేటీఆర్‌ను కూడా బయటకు పంపి పార్టీని తన చేతుల్లోకి తీసుకుంటాడని కవిత ఇటీవల చేసిన వ్యాఖ్యలను ఆయన ప్రస్తావించారు.బావ వెన్నుపోటు పొడుస్తాడన్న భయంతోనే కేటీఆర్ పాదయాత్రకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారని విమర్శించారు. పాదయాత్ర చేస్తే పార్టీలో తన ఇమేజ్ పెరిగి తనను నాయకుడిగా గుర్తిస్తారని కేటీఆర్ భావిస్తున్నారని అన్నారు. కేటీఆర్ పాదయాత్ర చేసినా, మోకాళ్ల యాత్ర చేసినా, చివరకు పొర్లు దండాల యాత్ర చేసినా ఫలితం మాత్రం శూన్యమేనని ఎద్దేవా చేశారు. సరుకు లేని నాయకులు ఎన్ని యాత్రలు చేసినా ప్రజల్లో ఆదరణ లభించదని, రైతుల గురించి కేటీఆర్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని బీర్ల అయిలయ్య అన్నారు. రైతు అంటే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటే రైతు అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 25 లక్షల మంది రైతు కుటుంబాలకు రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిందని, రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లకుపైగా పెట్టుబడి సాయం అందించామని తెలిపారు. సన్నవడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందించామని, వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు అందిస్తూ ఇప్పటి వరకు రూ.30 వేల కోట్లు ఖర్చు చేశామని అన్నారు. 32 నెలల లెక్కల ప్రకారం వ్యవసాయం, రైతు సంక్షేమానికి దాదాపు రూ.1.68 లక్షల కోట్లు ఖర్చు చేశామని, రైతుల సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఈ గణాంకాలతోనే స్పష్టమవుతుందని అన్నారు. వరి సాగు,ఉత్పత్తిలో తెలంగాణ పంజాబ్‌ను అధిగమించి దేశంలో నంబర్ -1గా నిలిచిందని బీర్ల అయిలయ్య గారు తెలిపారు. గత యాసంగి సీజన్‌లో 8,575 కొనుగోలు కేంద్రాల ద్వారా 81.12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 13.37 లక్షల మంది రైతులకు రూ.18,929 కోట్లు చెల్లించామని చెప్పారు. గత రెండు సీజన్లలో 1.47 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు రూ.35,077 కోట్లు చెల్లించామని తెలిపారు. రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్ని కార్యక్రమాలు చేపడుతుంటే తామే అన్నీ చేశామని కేటీఆర్ చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాస్త్రవేత్తలు ముందుగానే స్పష్టం చేశారని,వర్షపాతం తక్కువగా ఉండటంతో ఈసారి ప్రాజెక్టులు ఆశించిన స్థాయిలో నిండలేదని, ప్రస్తుతం ప్రాజెక్టుల్లో ఉన్న నీటిని అత్యంత జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసిందని అన్నారు. అయితే కేటీఆర్ నీళ్లపై కూడా రాజకీయాలు మొదలు పెట్టారని, సాగర్ ఎడమకాల్వకు నీళ్లు విడుదల చేయాలని రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. నీటి లభ్యత, ప్రాజెక్టుల పరిస్థితి, భవిష్యత్ అవసరాలను అంచనా వేసి ఎప్పుడు, ఎలా నీటిని విడుదల చేయాలో ప్రభుత్వానికి పూర్తిగా తెలుసని, ప్రస్తుతం ఆరుతడి పంటలు వేసుకోవాలని ప్రభుత్వం ఇప్పటికే రైతులకు సూచించిందని తెలిపారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించి తగిన వర్షాలు కురిసి ప్రాజెక్టులు నిండితే తప్పకుండా సాగునీటిని విడుదల చేస్తామని స్పష్టం చేశారు. రైతులు పంటలు వేసుకుని నీళ్లు లేక పంటలు ఎండిపోయి నష్టపోతే, ఆ పరిస్థితిని రాజకీయంగా ఉపయోగించుకోవాలన్నదే కేటీఆర్ ఆలోచనగా కనిపిస్తోందని విమర్శించారు. రైతుల సమస్యలపై చిత్తశు ద్ధి ఉంటే ప్రభుత్వానికి సహకరించాలని, రైతులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని, రైతులు వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకొని అప్రమత్తంగా ఉండాలని, కేటీఆర్ చేస్తున్న తప్పుడు ప్రచారాలు, నీచ రాజకీయాలను తిప్పికొట్టాలని బీర్ల అయిలయ్య పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులు, పేదలు, మహిళలు, యువతతో పాటు అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగుతోందని, ప్రజల ఆశీస్సులతో తెలంగాణను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు.

# గీతాంజలి పాఠశాలలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**నర్సంపేట ప్రతినిధి,సెప్టెంబర్ :04(తరంగాలు)**
మన దేశ సంస్కృతిని నిర్మించిన మహనీయులలో శ్రీకృష్ణ భగవానుడు ఒకడు ద్వారక నగరాన్ని సముద్రంలో రక్షణ కోసం నిర్మించి ప్రజలందరినీ ఆదరించిన మహానుభావుడు. ఆ భగవంతుని జన్మదినాన్ని పురస్కరించుకొని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో చిన్నారులు శ్రీకృష్ణ గోపిక అవతారాలతో పాఠశాలకు వచ్చి అందరిని ఆనంద పరవశంలో ముంచెత్తారు. ఇందులో భాగంగా నృత్య ప్రదర్శనలతో వచ్చిన అతిథులను ఆకట్టుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు గారు మాట్లాడుతూ భారత దేశ సంస్కృతి సాంప్రదాయాలు అతి పురాతనమైనవని వాటిని ఎంతో భద్రంగా పవిత్రంగా మన పూర్వీకులు కాపాడుతూ మన వరకు చేర్చారని మన వంతుగా కూడా అలనాటి సాంప్రదాయాలను పండుగలను కాపాడి మన తరువాత తరాలకు అందించడం మన బాధ్యత అని తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్ రాజేష్ గారు మాట్లాడుతూ మనుషులలో ఉండే స్వార్థాన్ని చెడు లక్షణాలను ఏ విధంగా ఎదుర్కోవాలో వాటిని ఎలా అంతం చేయాలో చెప్పిన ధీరపురుషుడు ఆదర్శమూర్తి అయినవాడు శ్రీకృష్ణ భగవానుడని అలాంటి వారిని ఆదర్శంగా చేసుకుని భవిష్యత్తులో ముందుకు సాగాలని గొప్ప వారి ఆశయాలను పాటించి ముందు తరాల వారికి ఆదర్శప్రాయంగా ఉండాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాల తర్వాత ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ఎంతో నియమ నిష్ఠలతో ప్రారంభించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు అందరూ కలిసికట్టుగా ఉట్టి కొట్టడానికి ప్రయత్నించి చివరికి ఉట్టి కొట్టి బహుమానం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమం ఆద్యంతం ఆనందంగా తిలకించారు.

## అమ్మకానికి తెలంగాణ ట్రాన్స్‌కో

- విద్యుత్ ట్రాన్స్‌మిషన్ సంస్థను ప్రైవేటుపరం చేసేందుకు తొలి అడుగులు వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం.

**నల్గొండ - సెప్టెంబర్ 4 తరంగాలు :**
ట్రాన్స్‌కోలో 26% వాటాను విక్రయించేందుకు వేగంగా ప్రణాళికలు.కేంద్ర ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం. తెలంగాణ విద్యుత్ ట్రాన్స్‌మిషన్ సంస్థ ట్రాన్స్‌కో లో ప్రభుత్వానికి ఉన్న 100% వాటాలో 26% విక్రయించాలని నిర్ణయించిన కాంగ్రెస్ ప్రభుత్వం. దీనికోసం డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ డీఆర్‌హెచ్‌పీ ను సిద్ధం చేసి, తన ఆర్థిక పరిస్థితిని, డబ్బు ఎందుకు అవసరం అనే అంశాలను సెబీకి తెలియజేసిన ట్రాన్స్‌కో. డీఆర్‌హెచ్‌పీకు సెబీ ఆమోదం తెలిపిన అనంతరం, ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ ఐపీవో కు వెళ్లి, స్టాక్ మార్కెట్ ద్వారా తమ షేర్లను ప్రజలకు విక్రయించనున్న ట్రాన్స్‌కో సంస్థ. మలి విడతలో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్, అనంతరం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లిస్ట్ అవనున్న కంపెనీ.ఈ ప్రక్రియ కోసం ప్రైస్ వాటర్‌హౌస్ కూపర్స్ అనే సంస్థను కన్సల్టెన్సీగా నియమించాలని నిర్ణయించిన తెలంగాణ పవర్ కో -ఆర్డినేషన్, ట్రాన్స్‌కోలో ఇతర సంస్థలకు భాగస్వామ్యం ఇవ్వాలని కొంతకాలంగా ఒత్తిడి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం. ఈ నేపథ్యంలోనే వాటా విక్రయిస్తున్నారా అనే అంశంపై నిపుణుల తో చర్చలు జరుగుతున్నాయి, ఇక ఐపీవోకు వెళ్లనున్న సంస్థల జాబితాలో మొదటి వరుసలో నిలవనున్న ట్రాన్స్‌కో.అయితే ఈ అంశం బయటికి రాకుండా ట్రాన్స్‌కో ఉద్యోగులు అనుమతి లేకుండా మీడియాతో మాట్లాడకూడదని, మాట్లాడితే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసిన ట్రాన్స్‌కో డైరెక్టర్ ఓరుగంటి శ్రీనివాసులు.

# నల్లగొండలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వంటా వార్పు...

- రేవంత్ సర్కార్‌పై హామీల మంటలు

**నల్గొండ -సెప్టెంబర్ 4 తరంగాలు :**
ప్రతీక్ రెడ్డి జూనియర్ కాలేజ్ వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వంటా వార్పు నిరసన ఈరోజు నల్గొండలో జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళలకు రూ.2,500 లు, వృద్ధులు, వితంతువులు, గీత కార్మికులు, చేనేత కార్మికులకు రూ.4 వేల పెన్షన్ హామీ వికలాంగులకు రూ.6 వేల పెన్షన్. రైతులకు ఇచ్చిన 2 లక్షల రుణమాఫీ, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కింద తులం బంగారం హామీని ఎందుకు అమ లు చేయలేదని రేవంత్ సర్కార్‌నీ





ప్రశ్నించారు, కేసీఆర్ హయాంలో అమలు చేసిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని ఆరోపించారు. వెయ్యి రోజుల పాలనలో హామీలు అమలు చేయకుండా సీఎం, మంత్రులు డ్రామాలు చేస్తున్నారని ఆరోపించారు, హామీలు అమలు చేసే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు, సెప్టెంబర్ 5న నకిరేకల్‌లో సీఎం రేవంత్ రెడ్డి సభ నేపథ్యంలో అధిక సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీద్దాం, రైతులు, పింఛనర్లు పెద్ద సంఖ్యలో సభకు తరలివచ్చి ప్రభుత్వాన్ని ప్రశ్నిద్దాం, ప్రభుత్వ హామీలపై ప్రజల్లో ఉన్న అసంతృప్తిని సీఎం దృష్టికి తీసుకెళ్లేందుకే నిరసన కార్యక్రమాలు చేపడుదాం, నకిరేకల్ సభలో సీఎం రేవంత్ రెడ్డి హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన చేయాలని ఈ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొద్దాము, రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. రేవంత్ సర్కార్ కు ప్రజలు తగిన గుణపాఠము చెప్తారు..

## భారత మార్కెట్లోకి హిమాలయన్ 440..

• భారీ ఇంజిన్, ఆకర్షణీయమైన ఫీచర్లతో బండి భలేవుంది..!



**సెప్టెంబర్ 4, ( తరంగాలు):**
మోటార్ సైకిళ్ల దిగ్గజం రాయల్ ఎన్‌ఫీల్డ్ నుంచి మరో బైక్ వచ్చింది. వినియోగదారులను ఆకట్టుకునేలా హిమాలయన్ 440 రకాన్ని భారత మార్కెట్లోకి తీసుకొచ్చింది కంపెనీ. లాంగ్ డ్రైవ్, అడ్వెంచర్ టూర్లకు వెళ్లే వారికి ఈ బండి చాలా సౌకర్యంగా ఉంటుందని సంస్థ పేర్కొంది. భారీ ఇంజిన్, ఆకర్షణీయమైన ఫీచర్లతో రూపొందిన ఈ మోడల్ ఎక్స్ షోరూమ్ ధర రూ.2.29 లక్షలు ఉందని సంస్థ వెల్లడించింది. హిమాలయన్ నేమ్ ప్లేటును తీసుకొచ్చి పదేళ్లకు గుర్తుగా ఈ వెరైటీని 443సీసీ ఇంజిన్, అప్డేటెడ్ ఫ్రేమ్‌తో తీసుకొచ్చామని సంస్థ తెలిపింది. రాయల్ ఎన్‌ఫీల్డ్ కంపెనీ హిమాలయన్ 440 రకాన్ని భారత మార్కెట్లో ప్రవేశపెట్టింది. సుదూర ప్రాంతాలకు వెళ్లాలనుకునే వారి సౌకర్యార్థం 2016లో తొలిసారి హిమాలయన్ వేరియంట్‌ను తీసుకొచ్చిన కంపెనీ.. పదేళ్లకు గుర్తుగా 440ను 430 సీసీ ఇంజిన్‌తో తీసుకొచ్చింది. సెప్టెంబర్ 4వ తేదీ, శుక్రవారం నుంచే కంపెనీ వెబ్‌సైట్‌లోకి వెళ్లి బుకింగ్ చేసుకోవచ్చని సంస్థ పేర్కొంది. ఈ బండి సెలా బ్లాక్, ముస్తంగ్ బ్రౌన్, నెలాంగ్ వైట్.. ఈ మూడు రంగుల్లో లభించనుంది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్.. సెన్సెక్స్ 362 పాయింట్లు లాభం



**సెప్టెంబర్ 4, ( తరంగాలు):**
భారత స్టాక్ మార్కెట్ శుక్రవారం లాభాల్లో ముగిసింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 362 పాయింట్లు పెరగగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 24 పాయింట్లు పెరిగింది. దీంతో నాలుగు రోజులుగా సాగిన నష్టాలకు శుక్రవారం బ్రేక్ పడింది. సెన్సెక్స్ ఉదయం 531.88 పాయింట్ల పెరుగుదలతో 76,684.74 వద్ద ప్రారంభమైంది. నిఫ్టీ 78.25 పాయింట్ల పెరుగుదలతో 23,951.70 వద్ద ప్రారంభమైంది. చివరకు సెన్సెక్స్ 362.57 పాయింట్ల లాభంతో 76,515.43 వద్ద, నిఫ్టీ 24.25 పాయింట్ల లాభంతో 23,897.70 వద్ద ముగిసింది. బ్రాడర్ మార్కెట్లో నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 విలువ 0.25 శాతం నష్టపోగా, నిఫ్టీ మైక్రోక్యాప్ 250 కూడా 0.67 శాతం నష్టపోయింది. నిఫ్టీ రియాల్టీ ఇండెక్స్ 0.90 శాతం పడిపోగా, నిఫ్టీ మెటల్ ఇండెక్స్ 1.07 శాతం పెరిగింది. 30 షేర్ బీఎస్ఈ ఇండెక్స్‌లో రిలయన్స్, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్, ట్రెంట్ లాభాల్లో ముగిశాయి. మరోవైపు ఐసీఐసీఐ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, ఎటర్నల్, సన్‌ఫార్మా, టెక్ మహీంద్రా, భారత్ ఎలక్ట్రానిక్స్, మారుతి నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ క్రూడాయిల్ ధర 95.52 డాలర్లుగా ఉంది. బంగారం ఔన్స్ ధర అంతర్జాతీయ మార్కెట్‌లో 4,472 డాలర్ల వద్ద కొనసాగుతోంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 94.49 వద్ద ఉంది. మరోవైపు ఆసియన్ మార్కెట్లు కూడా ఈ రోజు లాభాల్లోనే ముగిశాయి. హాంకాంగ్ హాంగ్‌సెంగ్ 2 శాతం, దక్షిణ కొరియాకు చెందిన కోస్పి అడ్వాన్స్డ్ 1.3 శాతం, జపాన్ నిక్కీ 225 ఇండెక్స్ 1.11 శాతం, షాంగై ఎస్ఎస్ఈ కాంపోజిట్ ఇండెక్స్ 0.35 శాతం లాభపడ్డాయి. అమెరికన్ మార్కెట్లు కూడా 1 శాతానికి పైగా లాభాల్లో ముగిశాయి.

## ఉత్తమ టీచర్లకు కొడంగల్ పిలుపు

• అవార్డుల ప్రదానోత్సవానికి ఒక రోజు ముందు వేదిక మార్పు
• టీచర్ల సంఘాల నేతల అసంతృప్తి

**హైదరాబాద్, సెప్టెంబర్ 4, ( తరంగాలు):**
టీచర్స్ డే రాష్ట్రస్థాయి వేడుకల వేదికను సర్కార్ అనూహ్యంగా మార్చింది. హైదరాబాద్ నుంచి కొడంగల్‌కు తరలించింది. అవార్డుల ప్రదానోత్సవానికి ఒక రోజు ముందుగా వేదికను మార్చడంతో గందరగోళం నెలకొన్నది. ప్రతి సంవత్సరం విద్యాశాఖ గురుపూజోత్సవాన్ని రవీంద్రభారతిలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. నిరుడు వేదికను మాదాపూర్‌లోని శిల్పకళావేదికకు మార్చారు. ఈ ఏడాది ఏకంగా కొడంగల్ జూనియర్ కాలేజీ మైదానానికి మార్చారు. వాస్తవానికి పబ్లిక్ గార్డెన్స్‌లోని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో నిర్వహించాలని అధికారులు భావించారు. రూ. 70లక్షలతో భవన్ను ఆధునీకరించారు. శుక్రవారం అనూహ్యంగా కొడంగల్‌కు మార్చారు. ఈ సారి 123 మందికి అవార్డులు అందజేయనుండగా, వీరంతా కొడంగల్‌కు చేరుకునేందుకు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొన్నది.

### టీచర్ల అసంతృప్తి

వేదికను కొడంగల్‌కు మార్చడంపై టీచర్లు, టీచర్ల సంఘాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశాయి. 'మొదట్లో టీచర్లను తమతో సమానంగా వేదిక మీద కూర్చొబెట్టారు. ఆ తర్వాత వీఐపీ గ్యాలరీకి మార్చారు. ఇప్పుడు ఏకంగా గ్రౌండ్‌లో ప్రేక్షకుల స్థాయికి దిగజార్చారు' అంటూ ఓ ఉపాధ్యాయ సంఘం నేత వాపోయారు. భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్ జిల్లాకు చెందిన అవార్డు గ్రహీతలు కొడంగల్‌కు, అక్కడి నుంచి మళ్లీ ఇండ్లకు చేరుకోవాలంటే రెండు, మూడు రోజులు ప్రయాణించాల్సి వస్తున్నదని మరో నేత వాపోయారు.

# ధర్మానికి దిక్సూచి శ్రీకృష్ణ పరమాత్ముడు

• ఉట్లు కొట్టే కార్యక్రమంలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్

**ఇల్లందు ప్రతినిధి, సెప్టెంబర్ 4, ( తరంగాలు):**
శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా దేశమంతటా పల్లెల్లో, గ్రామాలలో, నగరా లలో పట్టణాలలో జరుపుకునే వేడుకలు లో భాగంగా బాలకృ ష్ణుడు గా ఉన్నప్పుడు గోపిక లు ఉట్టిపై దాచిన వెన్నను దొంగిలించడానికి చేసిన ప్రయ త్నాలను కులాల వర్గాలక తీతంగా ముఖ్యంగా యాదవు లుఈ రోజు ఉట్లు కొట్టే కార్య క్రమం పండుగ వాతావరణం గా, ఆహ్లాదకరమైన వాతావ రణంలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరం 17వ డివిజన్ టీచర్స్ కాల నీ,ప్రకాష్ నగర్, చింతకాని మండలం కొదుమూరు, వైరా మండల అష్ట గుర్తి గ్రామాల్లో జరిగిన కృష్ణాష్టమి ఉత్సవాల లో డిసిసిబి డైరెక్టర్, అఖిలభార త యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, నాగనబోయి న రాజారాం లు పాల్గొని యాద వ యువకులను ప్రోత్సహిస్తూ, ఉట్టి తాడును గుంజడం, పో యడం లాంటి సంబరాలు జరిపారు. అనంతరం మల్లిబా బు యాదవ్ మాట్లాడుతూ, మూగజీవాలను కంటికి రెప్ప లా కాపాడుతూ, గోవులను సంరక్షిస్తూ అమాయకంగా జీవించే యాదవుల వంశంలో సాక్షాత్తు శ్రీమహావిష్ణువు దశావ తారం లో భాగంగా గోవులను ఇష్టపడే గోవిందునిగా, దుష్టు లను శిక్షించి, శిష్టులను రక్షించే శ్రీకృష్ణ పరమాత్మునిగా పరిపూ ర్ణమైన భగవంతుడిగా అవత రించిన మన యాదవ కులం ఎంతో పవిత్రమైనదని పురా ణాలు చరిత్రలు చెబుతున్నా యి. ఇప్పటివరకు తిరుపతి వెంకటేశ్వర స్వామి నికూడా ప్రతిరోజు మొట్టమొదటి దర్శనం మన యాదవులకు మాత్రమే ఉండడం మన అదృ ష్టంగా భావిస్తున్నాను అని తెలిపారు .మహాభారత యు ద్ధంలో శ్రీకృ ష్ణుడు బోధించిన గీతోపదేశం యుగాలు మారినా తరాలు మారినా ప్రపంచ వ్యాప్తంగా ధర్మానికి దిక్సూచి గా నిలబడిందని అన్నారు. అలాంటి మహాగ్రం ధమును ప్రతి ఒక్కరి ఇంటిలో ఉంచు కోవాలని, ఈ కార్యక్రమం జరు పుకుంటున్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. గతం లో కాటమరాజు ప్రతాపరుద్రు డు, శ్రీకృష్ణదేవరాయలు లాంటి యాదవులంతా రాజ్యాలను పాలించారని, వారి కాలంలో ప్రజలు సుఖశాంతులతో జీవించారని చరిత్రలు చెబుతు న్నాయి. అందుకే మన యాద వులంతా ఐక్యంగా ఉంటే గతంలో కోల్పోయిన వైభవాన్ని ఉత్తర భారత దేశంలో లాగా మనం కూడా ఇక్కడ సాధించ వచ్చని పిలుపునిచ్చారు. ఈ ఉత్సవ కార్యక్రమంలో నాగన్న బోయిన నాగరాజు, కొమ్ము శ్రీశైలం, కొమ్మ మల్లయ్య, మట్టపల్లి వెంకన్న, కొమ్ము శ్రీను, అవిరేని శ్రీను, వీరబోయిన సైదులు, అఖిలభారత యాదవ మహా సభ నాయకులు, కార్య కర్తలు, వృద్ధులు బాలురు, భారీఎత్తు న పాల్గొన్నారు.







# వర్ధన్నపేటలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



• శ్రీకృష్ణుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి: మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి

**వర్ధన్నపేట ప్రతినిధి , సెప్టెంబర్ 4, తరంగాలు :**
వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి శ్రీకృష్ణ పరమాత్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ పాలకుర్తి సారంగపాణి మాట్లాడుతూ.. శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం ధర్మం, న్యాయం, సత్యం, ప్రేమ, సోదరభావానికి ప్రతీక అని అన్నారు. శ్రీకృష్ణుడు భగవద్గీత ద్వారా మానవాళికి కర్తవ్య నిర్వహణ, ధర్మ మార్గంలో నడవడం, నిష్కామ కర్మ వంటి గొప్ప సందేశాలను అందించారని తెలిపారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సంప్రదాయబద్ధంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. యాదవుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వర్ధన్నపేట పట్టణంలో అన్ని కులాలు, మతాల ప్రజలు ఐకమత్యంతో పండుగలను జరుపుకోవడం పట్టణంలోని సోదరభావానికి నిదర్శనమని అన్నారు. శ్రీకృష్ణుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ అంబటి నర్సయ్య, సీఐ సంజీవరావు,ఎస్ఐలు సాయిబాబు, రాజు , మున్సిపల్ వైస్ చైర్మన్ నేతావత్ శిభారాణి--రాజేందర్, వార్డు కౌన్సిలర్ బెజ్జం పాపారావు, సిలువేరు కుమారస్వామి, చిరువేలు రమ -రాజశేఖర్, నునవత్ కమిలి -కిమా నాయక్, యాదవ సంఘం నాయకులు బక్కతట్ల రాజ్ యాదవ్, మంచాల రమాకృష్ణ, సిలువేరు శ్రీధర్, సభ్యులు కందుగుల నర్సయ్య, చందు సాయిలు, చందు రవి, బక్కతట్ల వెంకట్, ప్రజాప్రతినిధులు, భక్తులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



### ఎన్ఎస్ఈ మెగా ఐపీవో..

# రూ.30,000 కోట్ల పబ్లిక్ ఇష్యూకు సెబీ గ్రీన్‌సిగ్నల్

• దేశీయ స్టాక్ మార్కెట్ల చరిత్రలో ఇదే పెద్దది
• ఈ నెలలోనే లిస్టింగ్‌కు సన్నాహాలు?

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4( తరంగాలు):**
భారతీయ స్టాక్ మార్కెట్ల చరిత్రలోనే అతిపెద్ద పబ్లిక్ ఇష్యూ రాబోతున్నది. ఎప్పట్నుంచో ఎదురుచూస్తున్న నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) ఆఫ్ ఇండియా లిమిటెడ్ రూ.30,000 కోట్ల ఐపీవో (ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్)కు క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ ఆమోదం తెలిపింది. శుక్రవారం సెబీ తమ వెబ్‌సైట్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం.. ప్రపంచంలోనే అతిపెద్ద డెరివేటివ్స్ ఎక్స్ఛేంజ్‌గా ఉన్న ఎన్ఎస్ఈ ఐపీవోకు మార్గం సుగమం చేస్తూ అబ్జర్వేషన్ లెటర్ జారీ అయ్యింది. దీంతో ఎన్ఎస్ఈ ఐపీవో వస్తే.. ప్రస్తుతం హ్యుందాయ్ మోటర్ ఇండియా పేరిట ఉన్న భారీ పబ్లిక్ ఇష్యూ (రూ.27,858.75 కోట్లు) రికార్డు చెరిగిపోనున్నది. ఇక ఈ ఐపీవోలో ఎన్ఎస్ఈ 14.89 కోట్ల షేర్లను అమ్మకానికి పెట్టబోతున్నది. వచ్చే వారం షేర్ల ధరల శ్రేణి, ఇతర వివరాలను ఎన్ఎస్ఈ వెల్లడించే వీలుందని సమాచారం. సెప్టెంబర్ 15న మొదలై 24-25 తేదీల్లో లిస్టింగ్ ఉండవచ్చు.

### త్వరలో జియో ఐపీవో

త్వరలో జియో ఐపీవో కూడా రాబోతున్నది. ఇప్పటికే సెబీ ఈ బాహుబలి పబ్లిక్ ఇష్యూకు సై అన్నది. జియో దాదాపు రూ.37,700 కోట్లను సమీకరించనున్నది. దీంతో ఎన్ఎస్ఈ ఐపీవో రెండో స్థానానికి పరిమితం కాకతప్పదు. ఇక 2016 నుంచి ఎన్ఎస్ఈ ఈ ఐపీవో కోసం ప్రయత్నిస్తుండగా.. అనేక కారణాలతో అది సాధ్యం కాలేదు. ఇప్పటికి సెబీ నుంచి అనుమతి వచ్చింది. సెబీకి ఎన్ఎస్ఈ దాఖలు చేసిన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్‌పీ) ప్రకారం.. ఈ ఐపీవోలో ఎస్బీఐ 2.48 కోట్లదాకా షేర్లను, ఎంఎస్ స్ట్రాటజిక్ (మారిషస్) లిమిటెడ్ 1.60 కోట్ల షేర్లను అమ్మేయనున్నాయి. కెనడా పెన్షన్ ప్లాన్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డ్, బీవోబీ, స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్. జనరల్ ఇన్సూరెన్స్, న్యూ ఇండియా అష్యూరెన్స్, నేషనల్ ఇన్సూరెన్స్, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ తదితర కంపెనీలూ అమ్మనున్నాయి. అయితే ఎన్ఎస్ఈలో 10.72 శాతం వాటా ఉన్న ఎల్ఐసీ మాత్రం దూరంగా ఉండనున్నది. ఎస్బీఐకి 3.23 శాతం, ఎస్బీఐ క్యాపిటల్ మార్కెట్స్‌కు 4.33 శాతం, స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు 4.44 శాతం వాటాలున్నాయి.



## నూతన సీఐ సంజీవరావుకు ఘన స్వాగతం

- మర్యాదపూర్వకంగా కలిసిన ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోశాల వెంకన్న గౌడ్



వర్ధన్నపేట ప్రతినిధి , సెప్టెంబర్ 4,తరంగాలు : వర్ధన్నపేట పోలీస్ సర్కిల్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సంజీవరావును వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు పోశాల వెంకన్న గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.వర్ధన్నపేట మండల కేంద్రంలోని రక్షక భట నిలయంలో సీఐ సంజీవరావును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన సీఐకి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు కుల్ల యాకంతం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సంకినేని దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ అవార్డుకు మానుక వెంకటేశం

- ఇల్లందకు గర్వకారణం.. అభినందించిన వ్యాయామ ఉపాధ్యాయ సంఘం



వర్ధన్నపేట ప్రతినిధి , సెప్టెంబర్ 5 (తరంగాలు): వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు మానుక వెంకటేశం జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. ప్రస్తుతం ఆయన నల్లబెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులుగా సేవలందిస్తున్నారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు, విద్యా రంగంలో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తిస్తూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వరంగల్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు మన్నెం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి జలగం రఘువీర్ మాట్లాడుతూ మానుక వెంకటేశంకు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవలు అందిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఇల్లంద గ్రామానికి చెందిన వ్యక్తి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక కావడం గ్రామస్థులకు గర్వకారణమని పలువురు పేర్కొన్నారు.

## షుగర్ ఉన్నవారి ఆరోగ్యాన్ని కాపాడే పసుపు.. పరిశోధనల్లో తేలిన నిజం..

మధుమేహం రక్తంలో చక్కెర స్థాయిలను పెంచడమే కాకుండా రక్తనాళాలపై కూడా ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా దీర్ఘకాలం పాటు రక్తంలో చక్కెర అధికంగా ఉంటే రక్తనాళాల గోడల్లో మార్పులు రావడంతో పాటు గుండె సంబంధిత సమస్యల ముప్పు పెరుగుతుంది. అయితే వంటింట్లో సాధారణంగా ఉపయోగించే పసుపులో ఉండే కర్కుమిన్ అనే పదార్థం మధుమేహంతో దెబ్బతినే రక్తనాళాలకు కొంత రక్షణ కల్పిస్తుందని ఓ కొత్త అధ్యయనం సూచిస్తోంది. టైప్-1 మధుమేహం ఉన్న ఎలుకలపై నిర్వహించిన ఈ పరిశోధనలో కర్కుమిన్‌తో చికిత్స చేసిన తర్వాత రక్తనాళాల ఆరోగ్యంలో మెరుగుదల కనిపించింది. రక్తనాళాల్లో వాపు తగ్గడంతోపాటు కాల్షియం నియంత్రణ మెరుగుపడినట్లు పరిశోధకులు గుర్తించారు. అలాగే శరీరంలోని అతిపెద్ద బృహద్ధమని (అరోటా) నిర్మాణం, పనితీరులోనూ సానుకూల మార్పులు కనిపించాయి.



### ఎలుకలపై ప్రయోగం..

టైప్-1 మధుమేహం రక్తనాళాలను ఎలా ప్రభావితం చేస్తుందో తెలుసుకోవడంపై పరిశోధన ప్రధానంగా దృష్టి సారించింది. రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువకాలం పాటు అధికంగా ఉండటం వల్ల రక్తనాళాల గోడల్లో మార్పులు వస్తాయి. అలాగే రక్తనాళాలు కుచించుకోవడం, తిరిగి విస్తరించడం వంటి ప్రక్రియలు కూడా ప్రభావితమవుతాయి. కాలక్రమేణా ఈ మార్పులు గుండె, రక్తనాళాలకు సంబంధించిన వ్యాధుల ముప్పును పెంచే అవకాశం ఉంటుంది. ఈ ప్రభావాలను కర్కుమిన్ తగ్గించగలదా అనే విషయాన్ని పరిశీలించేందుకు టైప్-1 మధుమేహం ఉన్న మగ ఎలుకలను పరిశోధకులు ఉపయోగించారు. వాటిలో ఒక వర్గానికి 28 రోజుల పాటు కర్కుమిన్ ఇచ్చారు. మరో మధుమేహం ఉన్న ఎలుకల వర్గానికి కర్కుమిన్ ఇవ్వలేదు. అనంతరం వాటి రక్తనాళాలను, ముఖ్యంగా బృహద్ధమనిని పరిశీలించారు.

### మెరుగుపడిన రక్తనాళాల పనితీరు..

28 రోజుల చికిత్స అనంతరం కర్కుమిన్ తీసుకున్న ఎలుకల్లో రక్తనాళాల పనితీరు మెరుగుపడినట్లు గుర్తించారు. వాపు, కాల్షియం కార్యకలాపాలు, అలాగే హీట్ షాక్ ప్రోటీన్ 70 అనే ప్రోటీన్‌లోనూ మార్పులను పరిశోధకులు గమనించారు. కణాలను ఒత్తిడి నుంచి రక్షించడంలో, రక్తనాళాల పనితీరును నియంత్రించడంలో ఈ ప్రోటీన్ కీలక పాత్ర పోషిస్తుంది. పసుపులో ఉండే కర్కుమిన్‌కు యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నట్లు ఇప్పటికే తెలుసు. అయితే ఈ అధ్యయనం ప్రకారం మధుమేహం సందర్భంలో దాని ప్రభావం కేవలం వాపును తగ్గించడం, ఆక్సిడేటివ్ ఒత్తిడిని నియంత్రించడం వరకే పరిమితం కాదని తెలుస్తోంది. దీర్ఘకాలిక మధుమేహం శరీరంలో వాపు స్థాయిలను పెంచుతుంది. ఇది రక్తనాళాలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఈ పరిశోధనలో కర్కుమిన్ తీసుకున్న ఎలుకల్లో వాపుతో సంబంధం ఉన్న కొన్ని సూచికలు తగ్గినట్లు గుర్తించారు. రక్తనాళాల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో వాపు తగ్గడం కూడా ఒక కారణం అవుతుందని పరిశోధకులు భావిస్తున్నారు.

## కూచిపూడి చిన్నారులను అభినందించిన డాక్టర్ వన్నాల వెంకటరమణ





- కూచిపూడి నృత్యంతో అలరించిన చిన్నారులు
- విశ్వశాంతి పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

హనుమకొండ ప్రతినిధి , సెప్టెంబర్ 4, (తరంగాలు): శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని కడిపికొండ రాంపేటలోని విశ్వశాంతి ఉన్నత పాఠశాలలో ప్రత్యేక వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు అన్విత, ఆరాధ్య నిర్వహించిన కూచిపూడి నృత్య రంగప్రవేశ కార్యక్రమం ఆకట్టుకుంది.ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు, మాజీ మేయర్ టి. రాజేశ్వర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ అతిథిగా పాల్గొని చిన్నారుల నృత్య ప్రదర్శనను వీక్షించారు.ఈ సందర్భంగా డాక్టర్ వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ.. కూచిపూడి నృత్య రంగప్రవేశం చేసిన చిన్నారులు అన్విత, ఆరాధ్య అద్భుతమైన నాట్య ప్రదర్శనతో ఆకట్టుకున్నారని ప్రశంసించారు. చిన్నారులకు, వారి నృత్య గురువులకు శుభాకాంక్షలు తెలిపారు. విశ్వశాంతి పాఠశాలలో నృత్య శిక్షణను ప్రవేశపెట్టి విద్యార్థుల్లో కళా ప్రతిభను ప్రోత్సహించాలని పాఠశాల యాజమాన్యాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పరుశరాములు, మల్లిరెడ్డి సంపత్ రెడ్డి, బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి కర్నె రవీందర్, వాణి నృత్య నికేతన్ వ్యవస్థాపకులు, నాట్యాచార్య వానమామలై కృష్ణ దేవాచార్య తదితరులు పాల్గొన్నారు.



## హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం





- కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్ఎస్ నిరసన..
- పరకాల అంబేద్కర్ సెంటర్లో వంటావార్పు..
- రోడ్డుపైనే మహిళలతో భోజనం చేసిన చల్లా..
- మహిళలు, వృద్ధులు, విద్యార్థులకు తీరని అన్యాయం.
- చల్లా ధర్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే.

పరకాల, సెప్టెంబర్ 4,తరంగాలు : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించారు.1000 రోజుల కాంగ్రెస్ దగా పాలనకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పరకాల అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించిన వంటావార్పు కార్యక్రమానికి మహిళలు, వృద్ధులు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.రోడ్డుపైనే పొయ్యిలు వెలిగించి వంటలు చేసి మహిళలతో కలిసి మాజీ ఎమ్మెల్యే భోజనం చేస్తూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఒక్కొక్కటిగా ప్రజలకు దూరం చేస్తున్నారని మండిపడ్డారు.కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాల కింద ఇస్తామన్న తులం బంగారం ఎక్కడుందని ప్రశ్నించారు. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు అండగా నిలిచిన ఈ పథకాలను నిర్వీర్యం చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పటికీ ఆ హామీని అమలు చేయలేదన్నారు.మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామని గొప్పలు చెప్పుకుంటూ.. మరోవైపు పురుషులపై చార్జీల భారం పెంచి కుటుంబాల్లోనే పంచాయతీలు పెట్టే పరిస్థితి తీసుకొచ్చారని చల్లా ధర్మారెడ్డి విమర్శించారు.మహిళల రక్షణకు పటిష్టమైన భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం.. ఆ హామీని కూడా పట్టించుకోవడం లేదన్నారు. మహిళా సంఘాలకు పక్కా భవనాలు నిర్మిస్తామని చెప్పి ఆ హామీని పక్కన పెట్టారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో మహిళా సంఘాలకు నిర్మించిన భవనాలే నేటికీ కనిపిస్తున్నాయని, మహిళా సంఘాల సభ్యులను అడిగితే ఎవరు వారి కోసం పనిచేశారో చెబుతారని అన్నారు.మహిళా కమిషన్‌ను బలోపేతం చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం.. మహిళల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకుండా కమీషన్ల వసూళ్లకే ప్రాధాన్యత ఇస్తోందని చల్లా ధర్మారెడ్డి ఘాటుగా విమర్శించారు .కేసీఆర్ కిట్‌ను మాయం చేసి గర్భిణీలు, బాలింతలకు అందాల్సిన భరోసాను దూరం చేశారని, మహిళలకు రూ.2,500 ఇవ్వకుండా మోసం చేశారని ఆరోపించారు. విద్యార్థినులకు ఇస్తామన్న స్కూటీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. వృద్ధులకు కేసీఆర్ ప్రభుత్వం అందించిన పెన్షన్లే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా చేసిందేముందని నిలదీశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని చల్లా ధర్మారెడ్డి డిమాండ్ చేశారు. మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, పేదల సంక్షేమాన్ని విస్మరిస్తే ప్రజల నుంచి తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వానికి గుర్తుచేస్తూ.. ప్రజల పక్షాన బీఆర్ఎస్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని చల్లా ధర్మారెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## కూరగాయలను తినలేకపోతున్నారా.. ఈ మార్గాలను ప్రయత్నించండి..

ఎవస్త్రమ్ఖుఎశ్రీవం । కూరగాయలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వింటూ ఉంటారు. అయితే కూరగాయలను నేరుగా తినడం ఇష్టం లేని వారు చాలామందే ఉంటారు. అలాంటి వారు తమ రోజువారీ ఆహారంలో కూరగాయలను సులభంగా చేర్చుకునేందుకు కొన్ని ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. కూరగాయలను బలవంతంగా తినకుండా, నచ్చిన రుచులు, రూపాల్లో ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా వాటిని ఎక్కువగా తీసుకునే అవకాశం ఉంటుంది. రోజుకు తొమ్మిది కప్పుల కూరగాయలు తీసుకోవడం ఆరోగ్యకరమైన వృద్ధాప్యానికి ఉపయోగపడుతుందని పోషకాహార నిపుణులు పేర్కొంటున్నారు. కూరగాయలను నేరుగా తినడం కష్టంగా అనిపిస్తే వాటితో జ్యూస్ తయారు చేసుకుని తీసుకోవచ్చు. ఉదాహరణకు టమాటా, క్యారెట్, బీట్‌రూట్‌తో తయారు చేసే జ్యూస్ రుచిగా ఉండటంతో పాటు కూరగాయలను ఆహారంలో చేర్చుకునే సులభమైన మార్గంగా ఉపయోగపడుతుంది.

### జ్యూస్ రూపంలో..

పుదీనా, కొత్తిమీరతో తయారు చేసే జ్యూస్‌ను కూడా తీసుకోవచ్చు. రోజులో రెండు రకాల కూరగాయల జ్యూస్‌లు తీసుకోవడం ద్వారా గణనీయమైన మొత్తంలో కూరగాయలను ఆహారంలో చేర్చుకోవచ్చు. అయితే జ్యూస్ రూపంలో తీసుకోవడం వల్ల కూరగాయలు తినడం పూర్తిగా భర్తీ చేయకూడదని గుర్తుంచుకోవాలి. కూరగాయలను నేరుగా తినడం ఇష్టం లేని వారిలో చాలామందికి సలాడ్లు మాత్రం నచ్చుతాయి. అలాంటి వారు బొప్పాయి సలాడ్, ఆకుకూరల సలాడ్, దానిమ్మ-కీరదోస సలాడ్ వంటి వాటిని ప్రయత్నించవచ్చు. ఇలా సలాడ్ల రూపంలో కూడా రోజువారీ ఆహారంలో కూరగాయలు, ఇతర పోషక పదార్థాలను సులభంగా చేర్చుకోవచ్చు. సలాడ్లలో కూరగాయలను సహజ రూపంలో తీసుకోవడం వల్ల వాటిలోని పీచు పదార్థాన్ని పొందవచ్చు. అలాగే కూరగాయలలో ఉండే సహజమైన క్రంచ్, తాజాదనం సలాడ్లను మరింత ఆకర్షణీయంగా మారుస్తాయి. కూరగాయలను వండుకుని తినడం ఇష్టం లేని వారికి సలాడ్లు మరో మంచి ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుంది.



### సలాడ్‌గా కూడా తీసుకోవచ్చు..

రోజువారీ ఆహారంలో చివరగా సాధారణ కూరగా లేదా భాజీగా కూరగాయలను తీసుకోవచ్చు. అంటే జ్యూస్, సలాడ్, వండిన కూర అనే మూడు రకాలుగా కూరగాయలను రోజంతా విభజించుకుని తీసుకోవచ్చు. ఇలా చేయడం ద్వారా ఒకేసారి పెద్ద మొత్తంలో కూరగాయలు తినాల్సిన అవసరం లేకుండా రోజువారీ ఆహారంలో వాటిని సులభంగా చేర్చుకోవచ్చు. కూరగాయలను ఎక్కువగా తీసుకోవాలనే లక్ష్యం మొదట్లో భారంగా అనిపిస్తుందని, అయితే వాటిని వివిధ రూపాల్లో రోజంతా విభజించుకుంటే సులభంగా అలవాటు చేసుకోవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ఉదయం లేదా పగటిపూట తాజా కూరగాయల జ్యూస్, మరో సమయంలో రంగురంగుల సలాడ్, భోజనంలో వండిన కూరను చేర్చుకోవచ్చు. అయితే కూరగాయల జ్యూస్‌లు మాత్రమే తీసుకుంటూ, తాజా కూరగాయలను పూర్తిగా మానేయడం సరైన పద్ధతి కాదు.

## ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా.. అయితే మీలో సోడియం లోపం ఉందని అర్థం..



ఉప్పు.. మన రోజువారీ వంటల్లో తప్పనిసరిగా ఉపయోగించే పదార్థం. అయితే ఆరోగ్యంపై చర్చ వచ్చినప్పుడు ఉప్పును చాలామంది తప్పుగా చూస్తుంటారు. ముఖ్యంగా అధిక ఉప్పు తీసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయనే భయంతో కొందరు దాన్ని పూర్తిగా తగ్గించేందుకు ప్రయత్నిస్తారు. కానీ మన శరీరానికి సోడియం అనే ఖనిజం కూడా అవసరమే. శరీరంలో ద్రవాల సమతుల్యతను కాపాడటం, నరాల పనితీరుకు సహకరించడం, కండరాలు సరిగ్గా పనిచేయడం వంటి ముఖ్యమైన ప్రక్రియల్లో సోడియం కీలక పాత్ర పోషిస్తుంది. సాధారణంగా మనం తీసుకునే ఆహారం ద్వారా శరీరానికి తగినంత సోడియం అందుతుంది. అయితే ఎక్కువగా చెమట పట్టడం, తీవ్రమైన వ్యాయామం చేయడం, వేడి వాతావరణంలో ఎక్కువసేపు ఉండటం లేదా శరీరం నుంచి ద్రవాలు ఎక్కువగా కోల్పోవడం వంటి పరిస్థితుల్లో ఎలక్ట్రోలైట్ స్థాయిల్లో మార్పులు వస్తాయి. అలాంటి సమయంలో కేవలం నీరు తాగడం మాత్రమే సరిపోదని, శరీరంలోని ద్రవాలు, ఎలక్ట్రోలైట్లు, సోడియం మధ్య సమతుల్యత కూడా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు.

### ఈ లక్షణాలు కనిపిస్తే..

శరీరంలో సోడియం తక్కువగా ఉన్నప్పుడు కొన్ని సంకేతాలు కనిపిస్తాయి. అయితే ఈ లక్షణాలు కనిపించాయంటే తప్పనిసరిగా సోడియం లోపమేనని అర్థం కాదు. అయినప్పటికీ వాటిని నిర్లక్ష్యం చేయకుండా పరిస్థితిని గమనించడం అవసరం. ఎంత నీరు తాగినా దాహం తీరకపోవడం అలాంటి సంకేతాల్లో ఒకటిగా చెప్పవచ్చు. నీరు తాగిన వెంటనే మూత్రం రావడం, తరచూ దాహం వేయడం వంటి పరిస్థితులు ఉంటే శరీరంలో ద్రవాలు మాత్రమే కాకుండా ఎలక్ట్రోలైట్లు, సోడియం సమతుల్యతను కూడా పరిశీలించాల్సి ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు. శరీరానికి తగిన హైడ్రేషన్ అంటే కేవలం నీరు తీసుకోవడం మాత్రమే కాదని, నీరు, ఎలక్ట్రోలైట్లు, సోడియం మధ్య సమతుల్యత కూడా అవసరమని చెబుతున్నారు.

### తీపి పదార్థాలపై కోరిక..

అదేవిధంగా అదుపు చేయలేని తీపి పదార్థాల కోరిక కూడా కొన్ని సందర్భాల్లో కనిపిస్తుంది. ముఖ్యంగా ఎక్కువగా చెమట పట్టిన తర్వాత బిస్కెట్లు, స్వీట్లు వంటి వాటిని తినాలనే కోరిక పెరుగుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. అయితే ఇలాంటి కోరికలకు సోడియం స్థాయిల్లో మార్పులు కూడా ఒక కారణం అవుతాయని చెబుతున్నారు. అందుకే తీపి పదార్థాలపై కోరిక పెరిగినప్పుడు దాన్ని కేవలం స్వీట్ టూత్ గా భావించే ముందు ఆహారంలో తగినంత సోడియం, ఇతర ఎలక్ట్రోలైట్లు అందుతున్నాయా అనే విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచిస్తున్నారు. కండరాల్లో అకస్మాత్తుగా వచ్చే తిమ్మిర్లు కూడా మరో సంకేతంగా పేర్కొంటున్నారు. ముఖ్యంగా కాళ్ల కండరాలు పట్టేయడం, కాలివేళ్లు ముడుచుకుపోవడం, చేతి కండరాలు బిగుసుకుపోవడం లేదా పొట్ట కండరాలు గట్టిగా మారడం వంటి సమస్యలు కనిపిస్తాయి. ముఖ్యంగా మద్యం తీసుకున్న తర్వాత ఇలాంటి కండరాల తిమ్మిర్లు కనిపిస్తే కేవలం ఎక్కువ నీరు తాగడంపైనే దృష్టి పెట్టకుండా శరీరంలోని మొత్తం ద్రవాలు, ఎలక్ట్రోలైట్ల సమతుల్యతను కూడా పరిగణనలోకి తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

### భయపడాల్సిన పనిలేదు..

సోడియం విషయంలో పూర్తిగా భయపడాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. శరీరం స్వయంగా సోడియంను తయారు చేసుకోలేకపోవడంతో ఆహారం ద్వారా దాన్ని పొందాల్సి ఉంటుంది. అయితే సోడియం ఎక్కువగా తీసుకోవడం కూడా ఆరోగ్యానికి మంచిది కాదు. కాబట్టి దాన్ని పూర్తిగా దూరం పెట్టడం లేదా అవసరానికి మించి తీసుకోవడం కాకుండా వ్యక్తిగత అవసరాలను అర్థం చేసుకుని సరైన మోతాదులో తీసుకోవడం ముఖ్యం. ముఖ్యంగా ఎక్కువగా చెమట పట్టే పరిస్థితుల్లో లేదా శరీరం నుంచి ద్రవాలు కోల్పోయినప్పుడు కేవలం నీటిపైనే ఆధారపడకుండా ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కూడా గుర్తుంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అయితే తరచూ తీవ్రమైన దాహం, కండరాల తిమ్మిర్లు లేదా ఇతర అసాధారణ లక్షణాలు కనిపిస్తే స్వయంగా ఉప్పు తీసుకోవడం పెంచకుండా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం





- **మండల పార్టీ అధ్యక్షుడు నకరకంటి మోహన్ గౌడ్**

ఐనవోలు, సెప్టెంబర్ 4,తరంగాలు : ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని అయినవోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్ అన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు కొండపర్తి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.కొండపర్తి గ్రామంలోని కుమ్మరివాడ నుంచి బస్టాండ్ వాటర్ ప్లాంట్ వరకు సుమారు 1.2 కిలోమీటర్ల మేర నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను నకరకంటి మోహన్ గౌడ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. రోడ్డు నిర్మాణంతో గ్రామ ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు తొలగి, రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా మోహన్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని మోహన్ గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో అయినవోలు మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు పోలపల్లి శివశంకర్ రెడ్డి, విలేజ్ ప్రెసిడెంట్ గద్దల సుమన్, కాంటెస్ట్ సర్పంచ్ వరంగంటి సత్తిరెడ్డి, ఉప సర్పంచ్ పిట్టల సుధీర్, సీనియర్ నాయకులు మందల నర్సింహారెడ్డి, వరంగంటి కమలాకర్ రెడ్డి, కట్కూరి పరమేష్, సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాధిక శ్రీనివాస్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మాదాసు బాబు, రహీం, మాదాసు సునీల్, యూత్ అధ్యక్షులు అరూర్ అశోక్, కట్కూరి రమేష్ (బీఎల్ఏ), ప్రజా ప్రతినిధులు పిట్టల మణిపాల్, కట్ట సాంబరాజు, కట్కూరి రాజు, సంగినేని సాంబయ్య, బుర్రకబీదాస్ గౌడ్, మహిళా నాయకురాలు కట్కూరి నీరజ, వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు పిట్టల వెంకటస్వామి, మండల సమ్మిరెడ్డి, యూత్ నాయకులు సూత్రపు సాయి, కేశబోయిన శ్రీకాంత్, ముప్పిడి రామ్ విలాస్, మేస్త్రీ సంఘం జిల్లా/మండల అధ్యక్షులు మూల నరసింహులు, నీరటి కుమార్, వడియాల భూపాల్ రెడ్డి, సంగినేని సారయ్య, మెరుగు రాజు, అయినవోలు మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కట్కూరి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీలో ఉంటూ.. సొంత పార్టీకి వెన్నుపోటా!??

- **పార్టీలో ఉంటూ ప్రత్యర్థులకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు**
- **ఎమ్మెల్యే కార్యక్రమాలకు దూరం.. గ్రూపు రాజకీయాలతో పార్టీకి గండి**
- **పార్టీ వ్యతిరేక కార్యకలాపాలపై చర్యలు తీసుకోవాలి: మాజీ ఎంపిటిసి బొల్లెపెల్లి మధు**

ఐనవోలు, సెప్టెంబర్ 4,తరంగాలు :కొందరు అధికార పార్టీలో ఉంటూ.. సొంత పార్టీకి నష్టం కలిగించే పనులు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా అయినవోలు మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు.

అధికార పార్టీలో పదవి అనుభవిస్తూ.. అదే పార్టీని బలహీనపరిచేలా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు అయినవోలు మండల రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ, ప్రత్యర్థి పార్టీ కార్యకలాపాలకు పరోక్షంగా సహకరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### ఎమ్మెల్యే వస్తే.. ఈయన రారు??!

ప్రజా ప్రభుత్వం పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే పాల్గొన్నప్పటికీ, కావాలనే కొందరు నాయకులు ఆ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పార్టీ కార్యక్రమాల కంటే వ్యక్తిగత ఆధిపత్యానికే ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

### "నేను లేకుండా ఎమ్మెల్యే ఎవరు?" అనే ధోరణి!??

స్థానిక ఎమ్మెల్యేను ఉద్దేశించి అహంకారపూరిత వ్యాఖ్యలు చేస్తూ పార్టీ శ్రేణుల్లో విభేదాలు సృష్టిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నాయకత్వాన్ని గౌరవించకుండా వ్యక్తిగత ఇమేజ్ కోసం రాజకీయాలు చేయడం పార్టీకి నష్టం చేస్తుందని కార్యకర్తలు అంటున్నారు.

### ఎన్నికల్లో లోపల ఒకటి.. బయట మరొకటి!??

స్థానిక ఎన్నికల సమయంలో సొంత పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా అనుచరులను ఇతర పార్టీలకు పంపి వెన్నుపోటు రాజకీయాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. పార్టీ గుర్తుపై గెలిచిన వార్డు సభ్యులపై ఒత్తిడి తెచ్చి ప్రత్యర్థి పార్టీ సర్పంచ్‌కు మద్దతు ఇవ్వాలని బెదిరించారనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.

### వెయ్యి రోజుల పాలనకు దూరం.. గ్రూపు రాజకీయాలకు దగ్గర??

ప్రభుత్వం చేపట్టిన వెయ్యి రోజుల పాలనా కార్యక్రమానికి సైతం దూరంగా ఉండటం పట్ల పార్టీ శ్రేణులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. అదే సమయంలో ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ప్రత్యేక గ్రూపును తయారు చేసి పార్టీని అంతర్గతంగా బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.

### బీఆర్ఎస్ కార్యక్రమాల వెనుక ఎవరి హస్తం???

అధికార పార్టీలో కొనసాగుతూనే బీఆర్ఎస్ కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు మరింత



రాజకీయ వేడిని పెంచుతున్నాయి. పార్టీ నాయకత్వంతో కలిసి ప్రజా సమస్యలపై పనిచేయాల్సిన సమయంలో ప్రత్యర్థి శిబిరంతో సన్నిహితంగా వ్యవహరించడం వెనుక ఉద్దేశమేంటని పార్టీ కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు.

### పార్టీ కోసం కాదు.. పార్టీ పతనం కోసమేనా???

పార్టీ బలోపేతం కోసం పనిచేయాల్సిన నాయకులు అంతర్గత విభేదాలను పెంచితే క్షేత్రస్థాయిలో కార్యకర్తలు నష్టపోతారని విమర్శలు వస్తున్నాయి. వ్యక్తిగత ఆధిపత్యం కోసం పార్టీ ప్రయోజనాలను పక్కన పెట్టే ధోరణికి అధిష్ఠానం అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

### సస్పెన్షన్ చేయాలి.. విచారణ జరపాలి.

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, ఆరోపణలు నిజమని తేలితే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీటీసీ బొల్లెపెల్లి మధు పీసీసీ అధ్యక్షుడిని డిమాండ్ చేశారు. పార్టీలో ఉంటూ పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా పనిచేసే వారికి కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా "వంటావార్పులి"





- **హామీల పేరుతో మహిళలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది**
- **వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్**

వర్ధన్నపేట ప్రతినిధి , సెప్టెంబర్ 4,తరంగాలు :హామీల పేరుతో మహిళలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల దగా పాలనకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన వారం రోజుల పోరుబాట కార్యక్రమంలో భాగంగా మూడో రోజు వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ.. అధికారమే లక్ష్యంగా సాధ్యం కాని హామీలు, మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. మహిళలకు ఇచ్చిన గ్యారంటీలను విస్మరించి కాంగ్రెస్ ప్రభుత్వం మహిళాలోకాన్ని మోసం చేసిందన్నారు.మహిళలకు నెలకు రూ.2,500, కళ్యాణలక్ష్మి పథకంతో పాటు తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు అందిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడం లేదని విమర్శించారు.అదేవిధంగా వృద్ధులకు రూ.4,000, వికలాంగులకు రూ.6,000 పెన్షన్ ఇస్తామన్న హామీల పరిస్థితి ఏమైందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో మహిళలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని అరూరి రమేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ పార్టీ అధ్యక్షులు, నాయకులు, మహిళా నాయకురాళ్లు, , స్థానికులు ం పాల్గొన్నారు.

